నీరు నిలిచి.. దుర్గంధం వెదజల్లి

- పలు కాలనీల్లో డ్రెయినేజీలు లేక ఖాళీ స్థలాల్లోకి చేరిన వర్షపు నీరు
- దోమల విహారంతో ఇబ్బందులు


బీసీ కాలనీలోని ఖాళీ స్థలంలో నిలిచిన మురుగు


ఉర్దూ స్కూల్ ప్రాంతంలో రహదారి వెంట ఇలా..

నడిగూడెం : పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మారింది నడిగూడెం మండల కేంద్రం పరిస్థితి. రోజురోజుకూ గ్రామాలు అభివృద్ధి చెందుతున్నప్పటికీ నడిగూడెం మండల కేంద్రంలో మాత్రం డ్రెయినేజీ వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పలు కాలనీల్లో డ్రెయినేజీ వ్యవస్థ లేక ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద నీరు వీధుల వెంట ఉన్న ఖాళీ స్థలాల్లో నిలిచింది. దీంతో దోమలు, ఈగల సంచారం పెరిగింది. భరించడలేని దుర్వాసన వెదజల్లుతోంది. దోమల వ్యాప్తితో గత నెలలో అనేక మంది విష జ్వరాల బారిన పడ్డారు. సంబంధిత అధికారులు పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టకపోవడంతోనే ఎక్కడి మురుగు నీరు అక్కడే నిల్వ ఉంటున్నదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురుగు కాల్వలు నిర్మించాలని, పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

దుర్గంధం వెదజల్లుతోంది

మా ఇంటి వెనుక గల ఖాళీ స్థలంలో వర్షపు నీరు నిలిచింది. నీరు బయటకు పోయే అవకాశం లేదు. మురుగు నీటితో దుర్గంధం వెదజల్లుతోంది. దోమల స్వైరవిహారంతో రాత్రి సమయంలో ఇబ్బందులు పడుతున్నాం. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

– గుండు భిక్షం, నడిగూడెం

పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం

మండల కేంద్రంలో ఇళ్ల మధ్య మురుగు నీటి సమస్య మా దృష్టికి వచ్చింది. తక్షణమే ఆ ప్రాంతాలను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. నిధుల లేమీతో డ్రెయినేజీలు ఏర్పాటు చేయలేకపోతున్నాం.

– విజయకుమారి, ఎంపీఓ

క్లుప్తంగా

మంత్రి ఉత్తమ్‌కు పరామర్శ

హుజూర్‌నగర్ : మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి పితృవియోగం జరిగింది. మంగళవారం హైదరాబాద్‌లోని మంత్రి ఉత్తమ్ నివాసంలో ఆయనను స్థానిక కాంగ్రెస్ నాయకులు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్‌కుమార్, కౌన్సిలర్ తేజావత్ రాజానాయక్, వెంకటేశ్వర్లు, అజీజ్ పాషా, సుబ్బరాజు, మజీద్, మట్టయ్య, ముత్తయ్య, వీరబాబు, సైదులు, రాము, రవి ఉన్నారు.

కలెక్టర్‌కు పీస్ ఆఫ్ మైండ్ పుస్తకం బహూకరణ


కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు పుస్తకం అందజేస్తున్న వేణుగోపాల్‌రెడ్డి

మఠంపల్లి : మఠంపల్లికి చెందిన ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, మైండ్ పవర్ గేమ్‌లో గిన్నీస్ రికార్డుకెక్కిన డాక్టర్ తాటికొండ వేణుగోపాల్‌రెడ్డి రచయిత విజయార్కెతో కలిసి రచించిన పీస్ ఆఫ్ మైండ్, ఒత్తిడిని జయించండి, తదితర పుస్తకాలను మంగళవారం సూర్యాపేట కలెక్టరేట్‌లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు అందజేశారు. వేణుగోపాల్‌రెడ్డి ఇస్తు న్న మోటివేషనల్ తరగతుల గురించి తెలుసుకున్న కలెక్టర్ ఆయనను అభినందించినట్లు తెలిపారు.

టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా నాగేశ్వరరావు

మేళ్లచెరువు : టీఎస్ యూటీఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యదర్శిగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్.నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. సోమవారం సూర్యాపేటలో జరిగిన సంఘం మహా సభలో ఆయనను ఎన్నుకున్నట్లు తెలిపారు.

డాక్టరేట్ అందుకున్న జగిని ప్రసాద్‌కు సత్కారం


జగిని ప్రసాద్‌ను సన్మానిస్తున్న మిత్రమండలి సభ్యులు

కోదాడరూరల్ : సమాజ శ్రేయస్సు కోసం జగిని ప్రసాద్ స్వచ్ఛందంగా సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని సేవన్ వండర్స్ మిత్రమండలి సభ్యులు అన్నారు. ఇటీవల ఢిల్లీ వరల్డ్ పీస్ ఆఫ్ యునైటెడ్ నేషన్స్ నుంచి డాక్టరేట్ అందుకున్న జగిని ప్రసాద్‌ను మంగళవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మిత్రమండలి ఆధ్వర్యంలో సత్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఉన్నారు.

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

నడిగూడెం : ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ధ్యాన రత్న పురస్కారం గ్రహీత, ఖమ్మంకు చెందిన ధ్యాన నిపుణురాలు కాటేపల్లి శైలజ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి మందిరం ఆవరణలో ధ్యానంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నామని, ఆరోగ్యం పట్ల ప్రతిఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకుడు మోత్కూరి శ్రీనివాస్, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎంవీ.రమణ, కోశాధికారి బుస్సా మహేష్, మండవ వెంకటేశ్వరరావు, అనంతుల కృష్ణయ్య, బాలాజీ, అచ్చిరెడ్డి, నారాయణరెడ్డి, ఉపేందర్, అంజయ్య, వెంకన్న పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకారం అభినందనీయం


పాఠశాలకు ఫర్నిచర్ అందజేస్తున్న ఎన్‌ఆర్‌ఐ జుట్టుకొండ వెంకట్

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఎన్ఆర్ఐ సహకారం అభినందనీయమని ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ అన్నారు. మంగళవారం పాఠశాలకు ఎన్ఆర్ఐ జుట్టుకొండ వెంకట్ రూ.35వేలు విలువ చేసే రెండు బీరువాలు, కుర్చీలు, ఆఫీస్ చైర్ బహూకరించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బాదె రత్తమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ చైర్స్ అందజేత

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు నర్సకుమారిని మంగళవారం గ్రేటర్ వాసవీ క్లబ్ అధ్యక్షుడు గెల్లి సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రూ. 3వేలు విలువ గల స్టడీ చైర్స్ అందజేశారు. కార్యక్రమంలో గెల్లి పుష్పలత, కట్ట శ్రీనివాస్, మన్యం మణికుమార్, నిమ్మల శ్రీనివాస్, మన్నె ప్రభాకర్, సంపంగి శ్రీనివాస్, నగేష్ పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించాలి

నడిగూడెం : ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా అటవీ శాఖ అధికారి వి.సతీష్‌కుమార్ అన్నారు. నడిగూడెం, అనంతగిరి మండలాల్లోని గ్రామ పంచాయతీల్లో గ్రామ తాగునీటి సహాయకులకు మిషన్ భగీరథ (ఆర్‌డబ్ల్యూఎస్) ఆధ్వర్యంలో నడిగూడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో నాలుగు రోజులుగా నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చేతి పంపులు, సబ్ మెర్సిబుల్ పంపుల మరమ్మతులు, కంట్రోల్ ప్యానెల్, నీటి నాణ్యత, పైపులైన్ లీకేజీ, గేట్ వాల్ మరమ్మతులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం శిక్షణ పొందిన మంచినీటి సహాయకులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్‌డీ.ఇమామ్, మిషన్ భగీరథ గ్రిడ్ డీఈ అభినయ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు ఇర్ఫాన్, నాగరాజు, నడిగూడెం గ్రిడ్ ఏఈ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యోగానికి ఎంపికైన మధుకు సన్మానం


మధును సన్మానిస్తున్న వెంకటేశ్వర్లు, తదితరులు

నడిగూడెం : డీఎస్సీ ఫలితాల్లో మండలంలోని ఎకలాస్‌ఖాన్‌పేటలో నిరుపేద కుటుంబానికి చెందిన కిన్నెర మధు ఎస్జీటీ విభాగంలో 76 మార్కులు సాధించి 48వ ర్యాంకు సాధించాడు. మంగళవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మాదిగ ఉద్యోగుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు.. మధును ఘనంగా సన్మానించి అభినందించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు శోభన్‌బాబు, మేరాజుద్దీన్, మౌలానా, వీఎల్ఎన్.చారి, పర్వతాలు, వెంకటేశ్వర్లు, శ్రీదేవి, అహల్య, లలిత పాల్గొన్నారు.

ఎక్సైజ్ దాడుల్లో 440 కిలోల బెల్లం స్వాధీనం



పట్టుబడిన బెల్లం, వాహనంతో ఎక్సైజ్ అధికారులు

హుజూర్‌నగర్ : ఎక్సైజ్ అధికారులు హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని రెండుచోట్ల జరిపిన దాడుల్లో సారా తరలిస్తున్న నలుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి ఒక మారుతి ఓమ్ని వ్యాన్, ఒక ద్విచక్ర వాహనం, 9 లీటర్ల సారా, 440 కిలోల బెల్లం స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. ఈ దాడులకు సంబంధించిన వివరాలను మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ నాగార్జునరెడ్డి వెల్లడించారు. మేళ్లచెరువు మండలం కొత్తతండాకు చెందిన ఓర్సు వీరస్వామి, ఓర్సు మంగమ్మ తమ ద్విచక్ర వాహనంపై 4 లీటర్ల సారా తరలిస్తుండగా సారాతోపాటు వాహనాన్ని మేళ్లచెర్వు వద్ద పట్టుకుని, సీజ్ చేసి నిందితులు ఇద్దరిపై కేసు నమోదు చేశారు. అదేవిధంగా చింతలపాలెం మండలం ఎర్రకుంట తండాకు చెందిన వాంకుడోతు రవి, వాంకుడోతు నరేష్ తమ మారుతి ఓమ్ని వాహనంలో 440 కిలోల బెల్లం, 5 లీటర్ల సారాను తరలిస్తుండగా బెల్లం, సారాతో పాటు వాహనాన్ని దొండపాడు వద్ద పట్టుకుని సీజ్ చేశారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ దివ్య, సిబ్బంది రుక్మారెడ్డి, ధనుంజయ్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలు నిర్వహించాలి

మునగాల : మండలంలోని గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ పనులు గుర్తించేందుకు బుధవారం గ్రామసభలు నిర్వహించాలని ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్ కోరారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి.ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, పశు వైద్యాధికారిణి మమత, ఉపాధి హామీ ఏపీఓ శైలజ, ఈసీ కళ్యాణ్, ఏపీఎం నగేష్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

కబేళాకు తరలిస్తున్న పశువుల పట్టివేత


వాహనంలో కబేళాకు తరలిస్తున్న పశువులు

మునగాల: జాతీయ రహదారిపై మునగాల మండల కేంద్రంలోని యూటర్న్ వద్ద మంగళవారం మధ్యాహ్నం పశువులను కబేళాకు తరలిస్తున్న వాహనాన్ని మునగాల పోలీసులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. మునగాల ఎస్ఐ బి.ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మునగాల మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన షేక్ రియాజ్, షేక్ మహ్మద్ కొంత కాలంగా పశువుల వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఇరువురు కోదాడలో ఇద్దరు వ్యక్తుల నుంచి కొనుగోలు చేసిన రెండు ఆవులు, ఆరు ఎద్దులను హైదరాబాద్‌కు వాహనంలో తరలిస్తున్నారు. చాంద్రాయణగుట్ట కబేళాకు తరలిస్తుండగా నమ్మదగిన సమాచారంతో మునగాల పోలీసులు పట్టుకున్నారు. తాగునీరు, మేత, గాలి, వెలుతురు లేకుండా పశువులు కన్పించకుండా పట్టా కప్పి తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు వాహనం డ్రైవర్, ఇద్దరు హెల్పర్లు, వాహనం యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. పట్టుబడిన పశువులను సురక్షితంగా హైదరాబాద్ జియాగూడ గోశాలకు తరలించినట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ వివరించారు.

కార్మిక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి


సీఐటీయూలో చేరుతున్న కార్మికులు

మఠంపల్లి : ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, దానిలో భాగంగా వెల్ఫేర్ బోర్డు నిధులు కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ అనుబంధ సంఘం) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమయ్యగౌడ్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను కోరారు. మంగళవారం మండలంలోని మంచ్యాతండాలో జరిగిన నియోజకవర్గ స్థాయి సీఐటీయూ అనుబంధ కార్మిక సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు భవన నిర్మాణ కార్మికులు సీఐటీయూలో చేరారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్‌రస్‌మియా, అనంతప్రకాష్, నాయకులు వెంకటేశ్వర్లు, నెహ్రూ, సందీప్, నాగమణి, సక్రు, కోటియా, కొండానాయక్, తదితరులు పాల్గొన్నారు.

జోగయ్య ఆశయాలు సాధిద్దాం


జోగయ్య స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

గరిడేపల్లి : కాంగ్రెస్ నాయకుడు కటికం జోగయ్య ఆశయాలను సాధిద్దామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామాంజిగౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని పొనుగోడు గ్రామంలో జోగయ్య వర్ధంతి కార్యక్రమం ఆయన కుమారుడు పీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్మారక స్థూపం వద్ద నివాళులర్పించి మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎంపీపీ కటికం ఆశారమేష్, నేలపట్ల వెంకటేశ్వర్లు, బత్తిని రాంబాబు, నారాయణరెడ్డి, సైదులు, గోపయ్య, నరేష్, హుస్సేన్, వెంకన్న, గురుస్వామి, ప్రభాకర్, లింగస్వామి, మనోజ్, కిరణ్, శ్రీను, మహేష్, వీరశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జోగయ్యకు నివాళి

పొనుగోడులో కటికం జోగయ్య వర్ధంతిని మంగళవారం కటికం వేణు, శ్రీను ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా జోగయ్య స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అలుగుబెల్లి రవీందర్‌రెడ్డి, నక్క మట్టయ్య, అందె వెంకటేశ్వర్లు, ఏడుపాల సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

నేరేడుచర్ల : రాష్ట్రంలో కార్పెంటర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. ధనుంజయనాయుడు అన్నారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన ఉమ్మడి నేరేడుచర్ల మండల కార్పెంటర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 50 ఏళ్లు నిండిన కార్పెంటర్లకు రూ.5వేల పింఛన్ ఇవ్వాలని, డిజిటల్ ఆరోగ్య కార్డులు అందించాలని కోరారు. తునికిపాటి మల్లాచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు బోడ్డుపల్లి సుందరయ్య, జగన్నాథచారి, వెంకటేశ్వర్లు, లింగాచారి, శ్రీనివాస్ ఉన్నారు.

యోధుడు.. నారాయణరెడ్డి

గరిడేపల్లి : ప్రజా సమస్యలపై పోరాడిన యోధుడు దొంతిరెడ్డి నారాయణరెడ్డి అని ఖమ్మం జిల్లా సీపీఎం కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. మంగళవారం కొత్తగూడెంలో అనారోగ్యంతో మృతి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం మండల కార్యదర్శి యాకుబ్, రమేష్, బోయిళ్ల జ్యోతి, అర్జున్, యానాల సోమయ్య, జగన్, రాఘవరెడ్డి, సత్యనారాయణరెడ్డి, రవీందర్, సైదిరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలని ధర్నా


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లల్లో మౌళిక వసతులు కల్పించి లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కె. నయీం కోరారు. ఈమేరకు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు సొంతింటి కళను నెరవేర్చాలని ఇళ్లు నిర్మిస్తే వాటిలో అసంపూర్తిగా నిలిచిన పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించకుండా రాజకీయం చేస్తుందని ఆరోపించారు. అనంతరం తహసీల్దార్ వాజిద్‌అలీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గట్ల కోటేశ్వరరావు, చింతల నాగేశ్వరరావు, ఇమ్రాన్‌ఖాన్, అభిదర్‌నాయుడు, చలిగంటి వెంకట్, గొర్రె రాజేష్, దొంగరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నేరేడుచర్లలో నాయీ బ్రాహ్మణుల నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న నాయీ బ్రాహ్మణుల సంఘం నాయకులు

నేరేడుచర్ల : పట్టణంలో నూతనంగా కార్పొరేట్ హెయిర్ సెలూన్ ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం మండల నాయీ బ్రాహ్మణులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణుల సంఘం అధ్యక్షుడు మొగరాల వాసు మాట్లాడుతూ.. గత 30 ఏళ్లుగా కుల వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్నామని, కానీ కొందరు ఇతర కులాల వారు కార్పొరేట్ సెలూన్ ఏర్పాటు చేయడంతో పని దొరక్క ఇబ్బందులు పడుతున్నామన్నారు. అదేవిధంగా ప్రభుత్వం 50 ఏళ్లు పైబడిన నాయీ బ్రాహ్మణులకు రూ. 5 వేల వరకు పింఛన్లు చెల్లించాలని, హెల్త్ కార్డులు అందించాలని కోరారు. కార్యక్రమకంలో సంఘం నాయకులు సత్యనారాయణ, కాపర్తి శ్రీను, కృష్ణ, నాగయ్య, పిల్లుట్ల లక్ష్మణ్, వీరస్వామి, ఉదయ్, రాంప్రసాద్, తిరుమలగిరి నాగేశ్వర్‌రావు, సుందర్, వెంకన్న, నాగరాజు, సతీష్, ఉపేందర్, కార్తీక్, ధనమూర్తి ఉన్నారు.

వెంకటేశ్వర్లు మృతి పార్టీకి తీరని లోటు


వెంకటేశ్వర్లు మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పిస్తున్న నాగార్జునరెడ్డి

మునగాల : మండలంలోని తాడువాయి గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు మందపెల్లి వెంకటేశ్వర్లు మృతి పార్టీకి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారం వెంకటేశ్వర్లు (55) గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతదేహంపై నాగార్జునరెడ్డి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర్లు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, జుట్టుకొండ బసవయ్య, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, షేక్ సైదా, బ్రహ్మం, వెంకటేశ్వర్లు ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


చిలుకూరు : ర్యాలీలో పాల్గొన్న అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

చిలుకూరు : ప్రతిఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ గిరిబాబు అన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిలుకూరు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి షరీఫ్‌వుద్దీన్, బిల్ కలెక్టర్ ధర్మయ్యగౌడ్, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, వీవోఏలు పాల్గొన్నారు.

ఆలయ పరిసరాలు పరిశుభ్రం

హుజూర్‌నగర్ : స్వచ్ఛతా హీ సేవలో భాగంగా పట్టణ పరిధిలోని రామస్వామి గుట్ట వద్ద గల రామాలయ పరిసరాలను మంగళవారం శుభ్రపరిచారు. మున్సిపల్ కమిషనర్ యాకూబ్ పాషా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, అకౌంట్స్ అధికారి, సీనియర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

మోతె : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో మండల అభివృద్ధి అధికారి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆరోగ్య శాఖ, ఉపాధి హామీ సిబ్బంది, రెవెన్యూ, ఐకేపీ సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ సంఘమిత్ర, పీహెచ్‌సీ డాక్టర్ నాగరాజు, ఏపీఎం వెంకయ్య, సీసీలు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

డైవర్షన్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి


డైవర్షన్ రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న యువజన సంఘం నాయకులు

హుజూర్‌నగర్ : మున్సిపాలిటీ పరిధిలోని గోవిందపురం వద్ద నూతనంగా నిర్మించే బ్రిడ్జి పక్కన గల డైవర్షన్ రోడ్డు అధ్వానంగా ఉందని వెంటనే మరమ్మతులు చేపట్టాలని గోవిందాపురం అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కోరారు. మంగళవారం డైవర్షన్ రోడ్డు వద్ద నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. డైవర్షన్ రోడ్డుపై మొరం పోయకపోవడంతో ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విమన్, రాంబాబు, జానకిరాములు, జోసఫ్, అంబేద్కర్, అరుణ్, నాగరాజు, మాధవ్ పాల్గొన్నారు.

ఐకమత్యంగా సంఘాన్ని ముందుకు తీసుకెళ్దాం


ర్యాలీలో పాల్గొన్న యూనియన్ నాయకులు

హుజూర్‌నగర్ : కార్పెంటర్ల సంఘాన్ని ఐకమత్యంగా ముందుకు తీసుకెళ్దామని కార్పెంటర్స్ యూనియన్ మండల గౌరవ అధ్యక్షులు చేపూరి నరసింహాచారి, రాగి శ్రీనివాసచారి అన్నారు. పట్టణంలోని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో యూనియన్ మండల నూతన అధ్యక్షుడు గోదురు బ్రహ్మాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దోజు సూర్యనారాయణచారి, ప్రధాన కార్యదర్శి దేశోజు ఉపేంద్రచారి, కోశాధికారిరాగి రాజశేఖర్, సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించి మాట్లాడారు. అనంతరం ర్యాలీ తీశారు. నాయకులు శ్రీపాది రంగయ్యాచారి, చామర్తి నాగాచారి, రుద్రోజ్ శ్రీనివాసచారి, బ్రహ్మాచారి, శ్రీనివాసచారి, శివ, అనిల్, దుర్గాచారి, అలీ, నరసింహాచారి, శ్రవణ్, వీరాచారి పాల్గొన్నారు.

విద్యా సంస్థల్లో బతుకమ్మ సంబురాలు


మునగాల : సాయి గాయత్రి పాఠశాలలో బతుకమ్మలతో విద్యార్థినులు, ఉపాధ్యాయులు


కోదాడ : ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు, టీచర్స్


కోదాడ : న్యూ విజన్ పాఠశాలలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


నేరేడుచర్ల : అంజలి స్కూల్‌లో..


కోదాడ : కేఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో..


మునగాలలోని న్యూప్రజ్ఞ హైస్కూల్‌లో..


మోతె : హైదరాబాద్ స్కూల్‌లో..


చిలుకూరు : గ్లోబస్ స్కూల్‌లో..


హుజూర్‌నగర్ : బతుకమ్మ సంబరాల్లో ఉపాధ్యాయినులు, విద్యార్థులు


మేళ్లచెరువు : ఐడియల్ హైస్కూల్‌లో..


మునగాల: మాధవరం గ్రామంలోని యూపీఎస్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు